Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

ప్రచురణ : తిరుపతి సంపుటి : 02 సంచిక : 110 అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణంరాజు మంగళవారం 21 ఏప్రిల్ 2026 పేజీలు : 4 వెల : 3




## ఇవేమి ఎండలు రా బాబు



సాధారణంకన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదు

. ఇక అర్బన్ హీట్ ఐలాండ్ తో నగరాలు నిప్పులు కొలిమిలా మారుతున్నాయి

ఎండలకు తోడుగా కాలుష్యం, కాంక్రీట్ జంగిల్స్ విడుదల చేస్తున్న కర్బన ఉద్గారాలతో నగరాల్లో రెండు మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు



## ఢిల్లీకి హరీశ్‌రావు బృందం.. కాళేశ్వరం కమిషన్‌పై న్యాయపరమైన చర్చలు

- కాళేశ్వరంపై ఎల్లుండి తెలంగాణ హైకోర్టులో తీర్పు రానుంది.
- పార్టీ ఫిరాయింపుల కేసు, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై బీఆర్ఎస్ త్రిసభ్య బృందం చర్చించనుంది.

## తమిళనాడు అభివృద్ధి ఎన్డీయేతోనే

- నదుల అనుసంధానంతో దేశానికి నీటి భద్రత వస్తుంది
- భవిష్యత్తులో అన్నీ కుదిరితే గోదావరి- కృష్ణ- కావేరి నదులు అనుసంధానం కావాలి
- ప్రధాని నరేంద్ర మోదీ ద్వారానే ఇది సాధ్యమవుతుంది
- తమిళుల ప్రయోజనాలు పట్టని పార్టీలు మనకొద్దు.
- ఏపీ సీఎం చంద్రబాబు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కోయంబత్తూరు:**
ఎన్టీఆర్, ఎంజీఆర్‌లు చాలా దగ్గరి స్నేహితులని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. వారిద్దరూ కలిసి తమిళనాడుకు నీళ్లు తీసుకురావడానికి తెలుగు గంగ ప్రారంభించారని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులోని కోయంబత్తూరులో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల తరఫున ప్రచారం నిర్వహించారు. "ఇప్పటికీ చిత్తూరు, తిరుపతి పరిసరాల్లో తమిళమే మాట్లాడతారు. నా వివాహం కూడా చెన్నైలోనే జరిగింది. నదుల అనుసంధానంతో దేశానికి నీటి భద్రత వస్తుంది. భవిష్యత్తులో అన్నీ కుదిరితే గోదావరి-కృష్ణ- కావేరి నదులు అనుసంధానం కావాలి. - మిగతా3లో

## బీజేపీకి లొంగిపోయిన అన్నాడీఎంకే

- తమిళనాడును పాలించాలనే ఉద్దేశంతో ఆర్ఎస్ఎస్
- అవినీతి కారణంగా ఏఐఏడీఎంకే బీజేపీకి లొంగిపోయింది
- తమిళ సంస్కృతి, భాషను కాపాడేందుకు డీఎంకే
- కాంగ్రెస్ కట్టుబడి ఉన్నాయని వ్యాఖ్య
- మణిపూర్ ఉద్రిక్తతలపై కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు



## 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు భారత్

- కొరియా మధ్య వాణిజ్యం : మోదీ
- భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలకు ప్రజాస్వామ్య విలువలే పునాదని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
- "భారత్-కొరియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 27 బిలియన్ డాలర్లకు చేరుకుంది
- 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచే దిశగా ఈరోజు మేము పలు కీలక నిర్ణయాలు తీసుకున్నాం.





## వచ్చే 4,5 రోజులు నిప్పుల కొలిమే

- ఆ రాష్ట్రాల్లో తీవ్ర వడగాలులు: ఐఎండీ హెచ్చరిక
- ఏప్రిల్ 25 వరకు దేశంలో తీవ్ర వడగాల్పులు
- ఆ రాష్ట్రాల్లో మాత్రం వడగళ్ల వానలు!

# నిరుపయోగంగా ఎకో టూరిజం ప్రాజెక్టు



- అరకు పర్యాటకంలో నిర్వహణ లోపాలు
- అరకులో రెండేళ్ల క్రితం ప్రారంభించిన ఎకో టూరిజం ప్రాజెక్టు
- నిర్వహణ లోపంతో గుబురు పొదలతో దర్శనమిస్తున్న ఉద్యానవన ప్రదేశం
- అధికారులు చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు
- నిర్లక్ష్యానికి గురైన ఎకో టూరిజం ప్రాజెక్టు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**
ఆంధ్ర ఊటీ అరకులోయ అంటేనే పర్యాటక స్వర్గధామం. కానీ సుమారు రెండేళ్ల క్రితం ప్రారంభించిన ఎకో టూరిజం ప్రాజెక్టు ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. ఫలితంగా అరకులోయ వంటి సుందరమైన ప్రదేశాన్ని సందర్శించుకునే పర్యాటకులు ఆహ్లాదం పొందేందుకు వీలు లేకుండా పోయింది. ఎకో టూరిజం ప్రాజెక్టు నిర్వహణ గాలికి వదిలేయడం వల్ల పరిస్థితి ఈ విధంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. పూల మొక్కలతో చూడ చక్కగా ఏర్పాటు చేసిన నర్సరీ నేడు పొదలతో నిండిపోవడం గమనార్హం. అరకులోయలో రిసార్ట్‌లు, ప్రైవేటు లాడ్జిలు, అంతేకాకుండా ప్రభుత్వ అతిథి గృహాలకు మంచి డిమాండ్ ఉంది. ఈ డిమాండ్?ను దృష్టిలో ఉంచుకునిఅటవీ శాఖ ఆధ్వర్యంలో ఎకో టూరిజం ప్రాజెక్టు ద్వారా ఆదాయం పొందాలనే ఉద్దేశంతో అరకులోయలోని అటవీ శాఖ కార్యాలయం ఆవరణలో రూ.50 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను రెండేళ్ల క్రితం చేపట్టగా ఇప్పుడు అవి నిర్లక్ష్యానికి గురవడం బాధాకరం. పర్యాటకులు



## తల్లి, చెల్లి, బాబాయ్ జగన్‌కు ఎవరైనా ఒకటే

- మంత్రి నిమ్మల రామానాయుడు
- జగన్ క్రిమినల్ రాజకీయాలపై ఆ పార్టీ కార్యకర్తలు ఆలోచించాలని చెప్పిన మంత్రి నిమ్మల రామానాయుడు
- తన ధన దాహానికి, అధికార దాహానికి ఎవరు అడ్డొచ్చినా జగన్ తట్టుకోలేరని విమర్శ

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**
పాము తన గుడ్లను తానే చంపుకు తిన్నట్లుగా జగన్మోహన్ రెడ్డి వ్యవహారం ఉందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు ధ్వజమెత్తారు. తన ధనదాహం, అధికార దాహానికి ఎవరు అడ్డొచ్చినా తల్లైనా, చెల్లైనా, బాబాయ్ అయినా ఎవరైనా ఒకటేనని అన్నారు. జగన్ క్రిమినల్ - మిగతా3లో



## రాజస్థాన్‌లోని రిఫైనరీ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం

- ప్రధాని మోదీ మంగళవారం ప్రారంభించాల్సిన రిఫైనరీ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం
- ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారుల వెల్లడి



## లారక్ ద్వీపానికి దూరంగా ఉండండి

- ఇరాన్ దాడుల వేళ భారతీయ నౌకలకు ఇండియన్ నేవీ అడ్వైజరీ
- హార్మూజ్ జలసంధిలో రెండు భారతీయ నౌకలపై ఇరాన్ కాల్పులు
- ఈ నేపథ్యంలో ఇండియన్ ట్యాంకర్లకు రక్షణగా రంగంలోకి దిగిన నేవీ



## అమెరికాతో రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు

- దౌత్య మార్గాన్ని అనుసరిస్తున్నామని చెబుతూనే అమెరికా ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తోంది
- కాల్పుల విరమణ ఒప్పందం ప్రారంభం నుంచే అమెరికా నుంచి తమకు వ్యతిరేకత ఫిర్యాదులు ఎదురయ్యాయి
- ఇరాన్ విదేశాంగ ప్రతినిధి

వివరాలు 2లో..

## ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులు,తల్లిదండ్రులను సన్మానించిన యాజమాన్యం.



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**
వి.కోట పట్టణంలో ఉన్నటువంటి సివిఆర్ఎమ్,విద్యానికేతన్ ఉమ్మడి కాలేజీలకు సంబంధించిన యాజమాన్యం సోమవారంరోజు వినోద్మ రీతిలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివరాల్లోకి వెళితే రెండు కాలేజీలలోను ఉత్తమ మార్కులు సాధించి తమ ఉత్తమ ప్రతిభను ఘనపరిచినందుకుగాను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులను కాలేజీలో సన్మానించినారు. కార్యక్రమంలో ఉమ్మడి కాలేజీల యాజమాన్యంతో పాటు ప్రిన్సిపాల్ యుగంధర్ రెడ్డి మరియు అధ్యాపకు బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు76వ జన్మదిన వేడుకలు

**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా సోమవారం టీడీపీ శ్రేణులు శాంతిపురం నుండి కుప్పం వరకు భారీ బైక్ ర్యాలీ తోపాటు అన్నా క్యాంటీన్లో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కుప్పం టీడీపీ కార్యాలయం వద్ద కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పసుపు చొక్కాలు, టోపీలు, కండువాలతో హాజరయ్యారు. పార్టీ జెండా, పసుపు గొడుగుతో అలంకరించిన బైక్‌తో ర్యాలీని ప్రారంభించారు. శాంతిపురం నుండి బయలుదేరిన బైక్ ర్యాలీ కుప్పం పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగింది. ఈ సందర్భంగా టీడీపీ మండలపార్టీ అధ్యక్షుడు ఎన్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ, "చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని కార్యకర్తలంతా ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించి ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. ర్యాలీ అనంతరం మండలంలో అన్ని గ్రామాల్లో కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకున్నారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని "జై చంద్రబాబు", "జై టీడీపీ" నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పంచాయతీ పార్టీ ప్రెసిడెంట్లు, యూనిట్ ఇన్చార్జిలు క్లస్టర్ ఇన్చార్జిలు తెలుగు దేశం ముఖ్య నేతలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### సత్యసాయి వర్ధంతి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా

## మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20 :**
శ్రీకాళహస్తి పట్నంలోని పెళ్లి మండపం వద్ద సోమవారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేలచూరు చంద్రశేఖర్ చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా కన్వీనర్ పాండురంగయ్య మాట్లాడుతూ రాబోవు 24వ తేదీ సత్యసాయి వర్ధంతి సందర్భంగా సత్య సాయి వర్ధంతి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా మజ్జిగ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అలాగే 24వ తేదీ మహా నారాయణ సేవ బాలవికాస్ పిల్లలకు వేసవి తరగతుల ప్రారంభమవుతుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ పాండురంగయ్య సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లలో ఉచిత అన్నదాన కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**
శ్రీకాళహస్తి సోమవారం మన ప్రియతమ నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా నారా భువనేశ్వరి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాళహస్తి రామసేతు వంతెన వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను స్వర్గీయ మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ సందర్శించి, భక్తులకు , ప్రజలకు స్వయంగా వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా చంద్రబాబు ప్రారంభించిన అన్న క్యాంటీన్ల ద్వారా వేలాది మందికి ఉచితంగా భోజనం అందించడం చాలా సంతోషంగా ఉంది. భోజనం చేస్తున్న వారితో బొజ్జల బృందమ్మ మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. నిరుపేదలకు అండగా ఉండటమే మా ప్రభుత్వ, మా కుటుంబ ఆశయమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, ధర్మకర్తల మండలి సభ్యుడు గాదేపాకుల గోపి,శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు,ముత్యాలమ్మ దేవస్థానం అధ్యక్షురాలు బి. రేణుక దేవి, షాకిర్ అలీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చదవండి.. చదివించండి
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక

# కుప్పంలో స్విమ్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

## 905 మందికి వైద్య సేవలు





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 20:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో కుప్పం ఏరియా ఆసుపత్రిలో సోమవారం సూపర్ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం, పింక్ బస్ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 905 మందికి వైద్య సేవలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో 740 మందికి సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు, 165 మందికి పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ శిబిరానికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నిపుణుల వైద్య సేవలు అందించడం లక్ష్యంగా ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ శిబిరంలో కార్డియాలజీ, సిటి సర్జరీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, జనరల్ సర్జరీ, సర్జికల్ అంకాలజీ, మెడికల్ అంకాలజీ, రేడియేషన్ అంకాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని రోగులకు చికిత్సలు అందించారు. ఇక పింక్ బస్ ద్వారా నిర్వహించిన క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంలో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించగా, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణకు పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ పరీక్షలకు మహిళలు, పురుషులు విశేషంగా స్పందించి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, టీటీడీ బోర్డు సభ్యులు శాంతారాం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కుప్పం ఏరియా హాస్పిటల్ కమిటీ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, కడ అడ్వైజర్ రాజ్ కుమార్, పీకేఎం చైర్మన్ డాక్టర్ సురేష్, నాయకులు డాక్టర్ సుధీర్, స్విమ్స్ వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెదురుకుప్పంలో వైభవంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**



వెదురుకుప్పం మండలకేంద్రంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి బాణసంచా పేల్చుతూ ఆనం దోత్సాహాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా మోహన్ మురళి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు నిత్య కృషీవలు డిగా రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. నవ్యాంధ్ర నిర్మాణంలో ఆయన చూపుతున్న దూరదృష్టి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలు అభినంద నీయమని, ఆయురారో గ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి చెంగల్రాయ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి,ఏఎంసి ఉపాధ్యక్షుడు దేవరాజుల నాయుడు, ఇతర కూటమిపార్టీల మండల నాయకులు,క్లస్టర్ కన్వీనర్లు,కో-కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మహిళల భద్రత, గంజాయి నియంత్రణపై

## పోలీసుల ప్రత్యేక చర్యలు డి.ఎస్.పి పార్థసారథి

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**
చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో మహిళలపై నేరాల నివారణతో పాటు గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కుప్పం డి.ఎస్.పి పార్థసారథి తెలిపారు. మహిళల భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని, అత్యాచారాలు, వేధింపులు, బాలలపై జరిగే నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా పోక్సో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, విద్యాసంస్థలు, గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో యువతను చైతన్య పరచేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతున్నట్లు చెప్పారు. గంజాయి విక్రయాలు, రవాణాపై కఠిన నిఘా పెట్టి, నిందితులపై కేసులు నమోదు చేయడంతో పాటు చక్కగా ప్రకారం కఠిన



చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు 112, 181, 100 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా బాలల హెల్ప్‌లైన్ 1098, గంజాయి నియంత్రణకు 14500, సైబర్



క్రైమ్ ఫిర్యాదులకు 1930 నంబర్లను వినియోగించాలని సూచించారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రజల సహకారం అవసరమని, పోలీసులతో కలసి పనిచేస్తేనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని డి.ఎస్.పి పిలుపునిచ్చారు. ముఖ్యంగా ధైర్యస్పర్శపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా నేడు ప్రత్యేక వాహనాలను ప్రారంభించినట్టు డి.ఎస్.పి తెలిపారు.

## కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల 18వ వార్షికోత్సవం





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 18వ కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎల్.బి. ప్రదీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2008 సంవత్సరంలో మూడు కోర్సులతో ప్రారంభమైన ఈ కళాశాల ప్రస్తుతం 13 కోర్సులతో విస్తరించి, కుప్పం నియోజకవర్గంతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించే విద్యాసంస్థగా ఎదగడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఇప్పటి వరకు వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, వారిని ఉన్నత స్థాయికి చేర్చిన ఈ కళాశాల దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం వెయ్యికి పైగా విద్యార్థులతో కొనసాగుతుందని తెలిపారు. అత్యున్నత సాంకేతిక బోధనతో పాటు క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ కళాశాల ప్రత్యేక గుర్తింపు సాధించిందని చెప్పారు. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్నప్పటికీ, కళాశాల మూలాలను మరవకుండా తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు సాధించే విజయాలే గురువులకు నిజమైన గౌరవమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచి అందరినీ ఆకట్టుకున్నారు. జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ మధురస్మృతులను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి. రాజ్యలక్ష్మి, మాధవి, నమ్రత, చంద్రబాబు తదితర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కుప్పం కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వార్షికోత్సవం





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**
కుప్పం కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో నాలుగవ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా వేలూరు నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వి ప్రభా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వి ప్రభా మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి సేవాభావం, బాధ్యతల సమ్మేళనమని పేర్కొన్నారు. విద్యార్థులు సమాజానికి సేవ చేసే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. డాక్టర్ ఎన్ సునీల్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ నర్సింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తమ విభాగాల్లో నైపుణ్యం సాధించి ఉత్తమ నర్సులుగా ఎదగాలంటే పునాది నుంచి శిఖరం వరకు ప్రతి మెట్టును క్రమంగా అధిగమించాలని సూచించారు. శాంతా నాగరాజు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్ వి విమల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Cell: 9440332030 మా ప్రతి లక్ష్యం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# తమిళనాడు అభివృద్ధి ఎన్డీయేతోనే

-మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ ద్వారానే ఇది సాధ్యమవుతుంది. తమిళుల ప్రయోజనాలు పట్టని పార్టీలు మనకొద్దు. తమిళనాడు అభివృద్ధి, దేశ ప్రగతి కోరుకునేది.. ఎన్డీయే మాత్రమే" అని చంద్రబాబు అన్నారు. వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో సీఎం సమావేశమయ్యారు. తమిళంలో ప్రసంగం ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, తమిళనాడు అంటే ద్రవిడ సంస్కృతికి మూలమని, తమిళనాడులో ఆచారాలు, అలవాట్లు ఎప్పటికీ ప్రత్యేకమని అన్నారు. తమిళం అంటేనే అత్యంత ప్రాచీన భాషల్లో ఒకటని సీఎం చంద్రబాబు అన్నారు.

సతీమణి భువనేశ్వరితో కలిసి నివాసంలో కేక్ కట్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరితో కలిసి నివాసంలో కేక్ కట్ చేశారు. జీవితంలో మరో ఏడాది పూర్తవుతున్న సందర్భంలో నా ప్రయాణం గుర్తుచేసుకుంటున్నానని సీఎం వ్యాఖ్యానించారు. ఎప్పటికీ అండగా నిలిచే జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం గుర్తుచేసుకున్నానని, ఆమె సహకారం, ఆప్యాయత వల్లే ఈ జీవితం మరింత అర్థవంతంగా మారుతోందని సీఎం అన్నారు.

టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 76 కేజీల కేక్ కట్ చేశారు. వేడుకల్లో పల్లా శ్రీనివాసరావు, వర్ల రామయ్య, టీడీ జనార్దన్, మన్నవ మోహనకృష్ణ, బ్రహ్మం చౌదరి, పీతల సుజాత, గోనుగుంట్ల కోటేశ్వరరావు సహా పలువురు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు టీటీడీ ఛైర్మన్ విషెస్?

సీఎం చంద్రబాబుకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కంప్యూటర్ నుంచి క్వాంటమ్ వ్యాలీ వరకు, హైటెక్ సిటీ నుంచి వరల్డ్ క్లాస్ క్యాపిటల్ అమరావతి వరకు మట్టిని మణిగా మార్చిన మహా నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. విజన్‌కు ప్రతిరూపంగా నిలిచే దార్శనికుడు.. సీఎం చంద్రబాబుకు శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.


మీ నాయకత్వంలో ఏపీ మరింత పురోగతి సాధించాలి: నందమూరి బాలకృష్ణ

చంద్రబాబుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అంటూ తెలుపుతూ నందమూరి బాలకృష్ణ ట్వీట్? చేశారు. దూరదృష్టి, అభివృద్ధి పట్ల అంకితభావం ఇవే మీ నాయకత్వానికి ప్రతీక అని కీర్తించారు. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు నిరంతర కృషి ప్రతీ ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తోందన్నారు. ఏపీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న చంద్రబాబు విజన్ దేశానికే ఆదర్శం అని బాలకృష్ణ అన్నారు. 'మీ నాయకత్వంలో ఏపీ మరింత పురోగతి సాధించాలని కోరుకుంటున్నా, మీకు ఆయురారోగ్యాలు కలగాలని దేవుణ్ని మనసారా ప్రార్థిస్తున్నా' అంటూ నందమూరి బాలకృష్ణ ట్వీట్?లో రాసుకొచ్చారు.

'హ్యాపీ బర్త్ డే సీఎం సార్' – అన్న క్యాంటీన్ వద్ద ప్రజలు, అభిమానుల నినాదాలు

పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు విజయవాడ పటమట అన్న క్యాంటీన్‌కు వచ్చారు. అన్న క్యాంటీన్‌లో పేదలకు చంద్రబాబు దంపతులు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. 'హ్యాపీ బర్త్ డే సీఎం సార్' అంటూ క్యాంటీన్ వద్ద ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# ఇవేమి ఎండలు రా బాబు



**విజయవాడ :** వేసవి ఎండలు మండిపోతున్నాయి. సాధారణంకన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇక అర్బన్ హీట్ ఐలాండ్ తో నగరాలు నిప్పులు కొలిమిలా మారుతున్నాయి. ఎండలకు తోడుగా కాలుష్యం, కాంక్రీట్ జంగిల్స్ విడుదల చేస్తున్న కర్బన ఉద్గారాలతో నగరాల్లో రెండు మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. పగటిపూట ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఈ పరిస్థితులు అధిగమించి ప్రజలు సాధారణ జీవనం సాగించడానికి ఏపీ ప్రభుత్వం స్మార్ట్ ఆలోచన చేసింది. ఈ వేసవి ఆరంభం నుంచి రాష్ట్రంలో ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్నంలో మిస్ట్ స్ప్రేయింగ్ మెషీన్లతో వాతావరణాన్ని చల్లబరిచే ప్రయోగం చేస్తున్నాయి. గత నెల రోజులుగా విజయవాడ, విశాఖపట్నంలో ముఖ్య కూడళ్లు, ప్రధాన రహదారులలో మిస్ట్ స్ప్రేయింగ్ మెషీన్లు దర్శనమిస్తున్నాయి. వీటి ద్వారా నగరాల్లోని బహిరంగ ప్రదేశాలు, బస్టాండ్లు మరియు రద్దీగా ఉండే వీధుల్లో ఉష్ణోగ్రతను తగ్గించడానికి ఈ యంత్రాలను వాడుతున్నారు. ఇవి నీటిని చాలా సూక్ష్మమైన తుంపర్ల రూపంలో గాలిలోకి విడుదల చేస్తాయి. ఈ తుంపర్లు గాలిలోని వేడిని గ్రహించి ఆవిరైపోవడం ద్వారా చుట్టుపక్కల వాతావరణాన్ని తక్షణమే చల్లబరుస్తాయి. దీనివల్ల బాటసారులకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు. అంతేకాకుండా ఎండ వేడి మూడు నుంచి ఐదు డిగ్రీల వరకు తగ్గుతోందని ప్రభుత్వం చెబుతోంది.మహిమ అద్భుతం ప్రభుత్వం వినూత్నంగా అమలు చేస్తున్న ఈ స్మార్ట్ టెక్నాలజీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ప్రధానంగా 'ఆంధ్రా ఓవెన్'గా చెప్పే విజయవాడలో బాటసారులు కొత్త అనుభూతిని పొందుతున్నారని అంటున్నారు. విజయవాడలో వేసవి ఉష్ణోగ్రతలు సుమారు 44 డిగ్రీల సెల్సియస్ గా ఉంటాయి. కొన్నిసార్లు ఇవి మరో నాలుగు లేదా ఐదు డిగ్రీలు పెరుగుతుంటాయని నివేదికలు చెబుతున్నాయి. మే నెలలో ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుంది. దీంతో విజయవాడలో ఎండ తీవ్రత తగ్గించడానికి ప్రభుత్వం మిస్ట్ స్ప్రేయింగ్ మెషీన్లు అందుబాటులోకి తీసుకువచ్చిందని చెబుతున్నారు. మిస్ట్ స్ప్రేయింగ్ మెషీన్లు వెదజల్లే నీళ్లు రోడ్ల చుట్టుపక్కల వాతావరణాన్ని చల్లబరుస్తున్నాయి. వీటివల్ల రోడ్డు మధ్యలో ఉన్న మొక్కలు కూడా ఎండిపోకుండా పచ్చదనం పెరుగుతుందని అంటున్నారు. మరోవైపు ఈ ప్రక్రియ వల్ల కాలుష్యం తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం విజయవాడ, విశాఖపట్నంలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఈ విధానం సత్ఫలితాలను ఇస్తే భవిష్యత్తులో తిరుపతి, రాజమండ్రి వంటి నగరాల్లోనూ అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని చెబుతున్నారు. ఇక సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఉష్ణోగ్రతలను నిలువరించేందుకు కేంద్రీకృత వ్యవస్థ తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**మరో 2 రోజులు ఇంతేనా**

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విభిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయని, ఇవి రాబోయే రెండు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన వేడిమి ఉంటుందన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు.ఏపీఎస్‌డీఎంఏ ప్రకారం.. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు నుండి మన్నార్ గల్ఫ్ వరకు విస్తరించి ఉన్న ద్రోణి వాతావరణ పరిస్థితులను ప్రభావితం చేస్తోంది. దీని ఫలితంగా మన్యం, అల్లూరి, పోలవరం, ఏలూరు జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో ఉరుములతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. కడప జిల్లాలోని ఒంటిమిట్టలో 45 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 244 మండలాల్లో 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అల్లూరి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షాలు కూడా కురిశాయి. ఆదివారం పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, రాయలసీమ జిల్లాల్లో కొన్నిచోట్ల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ ప్రాంతాల్లోని 27 మండలాల్లో తీవ్రమైన వేడిగాలులు ఉండే అవకాశం ఉంది.విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లోని 25 మండలాల్లో కూడా వేడిగాలులు వీచే అవకాశం ఉంది. నమోదైన ఇతర గరిష్ట ఉష్ణోగ్రతలలో కర్నూలు జిల్లాలోని గూడూరులో 44.3 డిగ్రీలు, అనంతపురంలోని తేరన్నపల్లిలో 44.1 డిగ్రీలు, తిరుపతి జిల్లాలోని వరదయ్యపాలెంలో 43.5 డిగ్రీలు ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 25 వరకు వడగాలులతో కూడిన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలోని అక్కడక్కడా ఉరుములతో కూడిన మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉంది. అదే సమయంలో రాయలసీమలోని అక్కడక్కడా వడగాలులు కొనసాగే అవకాశం ఉండగా, కోస్తా ఆంధ్రప్రదేశ్ మరియు యానాంలోని అక్కడక్కడా వేడి, తేమతో కూడిన వాతావరణం నెలకొనే అవకాశం ఉంది.ఈ వాతావరణ పరిస్థితులు ఏప్రిల్ 25 వరకు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ బులెటిన్ తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ అంచనా వేశారు. కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన వేడి కొనసాగగా, మరికొన్ని ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై, మెరుపులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# మరో రెండు కొత్త రైల్వే లైన్లు



**విశాఖపట్టణం :** ఏపీకి కేంద్రం మరో తీపికబురు వినిపించింది. రాష్ట్రంలో కొత్త మరో రెండు రైల్వే లైన్లు ఏర్పాటు చేయనుంది. రాజమండ్రి - విశాఖపట్నం మార్గంలో నిడదవోలు - దువ్వాడ మధ్య రెండు రైల్వే లైన్ల ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.9889 కోట్లతో 198 కోట్ల మేరకు రైల్వే లైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టుతో అనుసంధానం పెరగటంతో పాటుగా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుందని ట్వీట్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ఏపీకి కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. రాజమండ్రి-విశాఖపట్నం మధ్యన రైల్వే లైన్ల ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజమండ్రి - విశాఖపట్నం మధ్య రూ.9,889 కోట్లతో 198 కిలోమీటర్ల మేరకు మరో రెండు రైల్వే లైన్ల ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ శనివారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిడదవోలు-దువ్వాడ రైల్వే స్టేషన్లను కలుపుతూ రైల్వే లైన్లు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖ జిల్లాల మీదుగా ఈ రైల్వే ప్రాజెక్టు రానుంది.మరోవైపు కేంద్రం తీసుకున్న నిర్ణయంతో పలు పోర్టులకు కూడా అనుసంధానం పెరగనుంది. కాకినాడ, మచిలీపట్నం, గంగవరం, విశాఖపట్నం పోర్టులకు అనుసంధానం పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. చెన్నై- హౌడా సెక్షన్‌లో ఈ రైల్వే ప్రాజెక్టు చేపడుతున్నారు. రద్దీ కారణంగా ఈ మార్గంలో ఆలస్యం జరుగుతోందని భావించిన కేంద్ర ప్రభుత్వం.. రైల్వే లైన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇక ఈ ప్రాజెక్టులో భాగంగా గోదావరి నది మీద మూడు బైపాస్‌లు, 4.3 కిలోమీటర్ల పొడవైన రైల్వే బ్రిడ్జి, 2.67కి.మీ వయాడక్ట్ నిర్మించనున్నారు.మరోవైపు కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. "ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ.. రాజమండ్రి (నిడదవోలు) ? విశాఖపట్నం (దువ్వాడ) మూడు, నాలుగో లైన్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను." అంటూ ట్వీట్ చేశారు.గోదావరి నదిపై 4.3 కిలోమీటర్ల రైలు వంతెనతో కూడిన ఈ ప్రాజెక్టు ద్వారా.. రద్దీని గణనీయంగా తగ్గుతుందని, ప్రయాణ సమయాన్ని మెరుగుపరుస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో అనుసంధానాన్ని మెరుగుపడుతుందని, ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. సరుకు రవాణాను పెంచటంతో పాటుగా పారిశ్రామిక వృద్ధికి, ఓడరేవుల ఆధారిత అభివృద్ధికి తోడ్పడుతుందని.. అన్నవరం, అంతర్వేది , ద్రాక్షారామం వంటి ఆధ్యాత్మిక ప్రాంతాలకు వెళ్లే భక్తులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ దిశగా మరో ముందడుగుగా అభివర్ణిస్తూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## తల్లి, చెల్లి, బాబాయ్ జగన్‌కు ఎవరైనా ఒకటే

-మొదటిపేజీ తరువాయి

రాజకీయాలని వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఆలోచించుకోవాలని సూచించారు.

పెద్ద దస్తగిరి హత్య, బాబాయ్ హత్య, జగన్ కారు చక్రాల కింద నలిగిన కార్యకర్త ఇలా ఎన్నో ఉదాహరణలు జగన్ నైజాన్ని బహిర్గతం చేస్తున్నాయని తెలిపారు. అలానే తాము మళ్లీ అధికారంలోకి వస్తే చంపేస్తాం, నరికేస్తాం అని అంటున్నారని అటువంటి హింసాత్మక ధోరణి కలిగిన వాళ్లు రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. అలానే కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి కంపెనీలు వస్తుంటే జగన్ మాత్రం అధికారంలోకి వస్తే వాటిని రాష్ట్రం నుంచి తరిమేస్తామని బెదిరిస్తున్నారని మంత్రి నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సన్నిహితుడు నిత్యానంద రెడ్డి సొంత పార్టీకి చెందిన దస్తగిరిని హత్య చేయటం వారి స్వార్థాన్ని తెలుపుతోందని మండిపడ్డారు. తాడేపల్లిలో తనకున్న అనుబంధంలో భాగంగానే దస్తగిరి హత్య జరిగిందని ఆరోపించారు. హింసా రాజకీయాలు నడిపే వారికి రాష్ట్రంలో చోటు లేదని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వైఎస్సార్సీపీకి చోటు లేకుండా చేయాలని మంత్రి నిమ్మల కోరారు. అదే విధంగా నిత్యానందరెడ్డి, దస్తగిరి హత్యలతో వైఎస్సార్సీపీ వైఖరి ఏమిటో తెలుస్తోందని మండిపడ్డారు. తాడేపల్లితో ఉన్న అనుబంధం వల్లే కబ్జాలు, సెటిల్‌మెంట్లు చేశారని ఇంక వైఎస్సార్సీపీ నేతలు డబ్బు కోసం దారుణంగా హత్యలు చేశారని మంత్రి నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నిరుపయోగంగా ఎకో టూరిజం ప్రాజెక్టు

-మొదటిపేజీ తరువాయి

పర్యాటకులు అడవిలో ఉన్న అనుభూతి పొందాలనే ఉద్దేశంతో అటవీశాఖ అధికారులు పలు పనులను చేపట్టగా ఇప్పుడు అవి ఆహ్లాదానికి నోచుకోవడం లేదు.

వినియోగంలో లేని సౌకర్యాలు

ఇందులో భాగంగానే పర్యాటకులు కొత్త అనుభూతి పొందాలని ఉద్దేశంతో ఫోటోలు తీసుకునేందుకు వీలుగా చిన్నారుల పార్క్, ఉద్యానవనంతో పాటుగా మార్నింగ్ వాక్?కు వీలుగా ట్రాక్ తదితరాలను సైతం ఏర్పాటు చేశారు. అయితే ఆ ప్రాంతంలో ఇప్పుడు అడ్డదిడ్డంగా పనికిరాని మొక్కలతో నిండిపోయింది. వీటితో పాటుగా పర్యాటకులు విడిది చేసేందుకు వీలుగా టెంట్లను సైతం ఏర్పాటు చేశారు. అదే విధంగా యువత విడిది చేయాలనే ఉద్దేశంతో తక్కువ ధరకే డార్మెటరీని ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం అవి వినియోగంలో లేవు. టెంట్?ల వద్ద పర్యాటకుల కోసం రాత్రివేళ విద్యుత్ దీపాలను సైతం ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం ఇతర రకాలైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

**చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

ప్రజలు కానీ ప్రస్తుతం నిర్వహణ లేకపోవడంతో తుప్పలు, పొదల మధ్య ఎకో టూరిజం ప్రాజెక్టు పడి ఉంది. నిర్వహణ చేపట్టాల్సిన అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యంతో ఎకో టూరిజం ప్రాజెక్టు పర్యాటకులకు ప్రతికూలంగా మారింది. పర్యాటకులు కోసం సీఎస్?ఆర్ నిధుల కింద ఏర్పాటు చేసినటువంటి రక్షిత తాగునీటి పథకం సైతం నిరుపయోగంగా తయారైంది. ఎకో టూరిజం ప్రాజెక్టును తిరిగి పట్టాలెక్కించే విధంగా అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

**మరికొన్ని విశేషాలు**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం అరకు అభివృద్ధికి వరాలు ప్రకటించింది. అరకులో ప్రపంచ స్థాయి ట్రెక్కింగ్, హైకింగ్ సౌకర్యాలను కల్పించనున్నట్లు కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి దీన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సాహస పర్యాటకానికి ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర నిర్ణయం కార్యరూపం దాలిస్తే అరకుకు కూడా పర్యాటకులు వరుస కట్టే అవకాశం కనిపిస్తోంది. ప్రపంచం నలుమూలల నుంచి ట్రెక్కింగ్ ప్రియులు ఇక్కడికు వస్తారు. దీంతో స్థానికులకు కొత్త ఉద్యోగాలు దక్కడంతో పాటు ఇక్కడ వ్యాపార రంగం విస్తరించే సూచనలు ఉన్నాయి. తద్వారా అరకు ప్రాంత అభివృద్ధికి కొత్త బాటలు పడతాయి. దాంతో అరకలోయ తాత్కాలికంగా ఉన్న సమస్యలను అధిగమించి పర్యాటకంగా పుంజుకుంటుందని ఆశిద్దాం.

## అరటికి ఏమైంది

**రాజమండ్రి :** పశ్చిమ ఆసియాలో ఎగుమతులపై నెలకొన్న ఉద్రిక్తతలు, మధ్యవర్తుల జోక్యం, ఏకకాలంలో పంట కోత, అస్తవ్యస్త వాతావరణ పరిస్థితులు వంటి ప్రపంచ, స్థానిక కారణాలతో అరటి రైతులు నష్టపోతున్నారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో టన్నుకు రూ. 18,000 నుంచి రూ. 27,000 మధ్య ధరలు పలికినప్పటికీ.. ఎగుమతి డిమాండ్ తగ్గడంతో మార్చి నుంచి ధరలు తీవ్రంగా పడిపోయాయి.ఒక దశలో, ధరలు టన్నుకు రూ. 6,000-రూ. 9,000 కు పడిపోయాయి. తర్వాత ధరలు సుమారు రూ. 10,000 – రూ. 11,000 వరకు స్వల్పంగా కోలుకున్నప్పటికీ రైతులకు పెద్దగా ప్రయోజనం లేకుండా పోతోంది. అరటి సాగులో పులివెందుల ప్రాంతం ఎక్కువ వాటాను కలిగి ఉంది. దాదాపు 25,000 ఎకరాలలో విస్తరించి ఉంది. ఇతర ప్రాంతాలలో 8 నుండి 10 రోజులతో పోలిస్తే.. ఈ ప్రాంతపు అరటిపండ్లు వాటి నాణ్యతకు పెట్టింది పేరు. 12 నుండి 14 రోజుల పాటు ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి.ఇక్కడ నుంచి సగటున ప్రతిరోజూ 1,000 టన్నులకు పైగా అరటిపండ్లు ఢిల్లీ, కోల్‌కతా, శ్రీనగర్ వంటి నగరాలకు, అలాగే హర్యానా, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలకు రవాణా అవుతున్నాయి. అరబ్ దేశాలకు కూడా ఎగుమతులు జరుగుతాయి. ప్రతిరోజూ 10 నుండి 16 ట్రక్కుల లోడ్లు వెళ్తాయి. ప్రతి ట్రక్కు 20 నుండి 25 టన్నుల సరుకును తీసుకువెళుతుంది. ఇది ముంబై ఓడరేవులకు చేరడానికి ముందు అనంతపురం జిల్లాలోని తాడిపత్రి రైల్వే స్టేషన్ మీదుగా వెళుతుంది.ఉత్పత్తి బాగా ఉన్నా.. అధిక రవాణా ఖర్చులు లాభాలను తగ్గిస్తున్నాయి. రైతులు 20 టన్నుల రవాణాకు రూ. 80,000 నుండి రూ. 1.1 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. అంటే కిలోకు రూ. 6-8 చొప్పున ఖర్చవుతోంది. దీనితో పోలిస్తే, మహారాష్ట్ర రైతులకు కిలోకు కేవలం రూ. 2-3 మాత్రమే ఖర్చవుతోంది. మహారాష్ట్ర నుండి ముందుగానే అరటి రావడం కడప ఉత్పత్తులకు డిమాండ్‌ను మరింత బలహీనపరిచింది.కొనుగోలుదారులు లేకపోవడం వల్ల పెద్ద మొత్తంలో పంట అమ్ముడుపోకుండా పొలాల్లోనే కుళ్లిపోతోందని రైతులు అంటున్నారు. ఎకరానికి సాగు ఖర్చులు రూ. 1.5 లక్షలకు చేరుకుంటుండగా, 15-20 టన్నుల దిగుబడిని ఆశిస్తున్న తరుణంలో ప్రస్తుత ధరలతో నష్టాలో ఉన్నాయని రైతులు వాపోతున్నారు.ఎగుమతులకు అంతరాయం కలగడం, మహారాష్ట్రలో ఉత్పత్తి పెరగడం అనే రెండు కారణాల వల్ల ధరలు తగ్గాయని అధికారులు చెబుతున్నారు. డిమాండ్ పెరగడంతో ధరలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, రైతులు మాత్రం ఇంకా అనుమానంగానే ఉన్నారు. ధరలను తగ్గించడానికి మధ్యవర్తులు అంతర్జాతీయ అంశాలను సాకుగా చూపుతున్నట్టుగా చెబుతున్నారు.

## తిరువూరు, సత్యవేడు...

**రిజర్వుడు నియోజకవర్గాల్లో అంత....**

**తిరుపతి :** తెలుగుదేశం పార్టీ షెడ్యూల్ కులాల నియోజకవర్గాల నేతల్లో అసంతృప్తి నెలకొంది. అనేక నియోజకవర్గాల్లో నేతలు టీడీపీలో తాము లాభం పొందలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. తిరువూరుతో పాటు తాజాగా సత్యవేడు నియోజకవర్గం నేతలు కూడా బాహాటంగా బయటపడటం ఒకింత పార్టీకి ఇబ్బందికరంగా మారింది. నేతలను కట్టడి చేయాల్సిన నాయకత్వం అక్కడ మరొకరిని ఇన్ ఛార్జిగా పెట్టి ప్రోత్సహిస్తుండటం, వారే నియోజకవర్గంపై పెత్తనం చేస్తుండటంతో నేతలు తిరగబడుతున్నారు.తిరువూరు నియోజకవర్గంలో ఏదైతే జరిగిందో సత్యవేడులోనూ అదే జరిగింది. తిరువూరులో కొలికపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అక్కడ పెత్తనమంతా ఎంపీ కేశినేని చిన్నిదంటూ ఆయనే నేరుగా ఆరోపణలు చేశారు. మద్యం, ఇసుక వంటి దందాలను సాగిస్తున్నారని అన్నారు. తాను టిక్కెట్ కోసం యాభై కోట్లు ఇచ్చానని కొలికిపూడి గతంలో ఆరోపించారు. తాజాగా సత్యవేడు నియోజకవర్గంలో ఆదిమూలం కుమారుడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి తమకు వంద కోట్లు ఇస్తే నియోజకవర్గం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తామని ప్రకటించారు.నిజంగా మొన్నటి ఎన్నికల్లో వంద కోట్ల రూపాయలు ఆదిమూలం ఖర్చు చేశారా? ఎన్నికల కోసమే ఖర్చు పెట్టారా? మరెవరికైనా నిధులు ఇచ్చారా? అని సోషల్ మీడియాలో ట్రోల్ అవుతుంది. ఒక్క సత్యవేడు నియోజవర్గం ఆదిమూలం వంద కోట్లు ఖర్చు పెట్టారంటే మిగిలిన నియోజకవర్గాల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు.

## దివ్యాంగులకు శ్రీవారి దర్శన కార్యక్రమం

### 108మందికి ప్రత్యేక ఏర్పాట్లు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా కుప్పం నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులకు శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 75 మంది దివ్యాంగులు, 24 మంది వాలంటీర్లు, 9 మంది నిర్వాహకులు కలిపి మొత్తం 108 మందికి తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శనం కల్పించనున్నట్లు టీటీడీ బోర్డు సభ్యుడు వైద్య శాంతారామ్ తెలిపారు. చుక్కల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులు తిరుమలకు బయలుదేరిన ఆర్టీసీ బస్సును ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షుడు జెండా ఊపి ప్రారంభించారు. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ముఖ్యమంత్రి సి.బి.ఎన్ 76వ జన్మదినోత్సవం జరిపిన తెలుగు తమ్ములు.



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**
వీకోట ఎన్టీఆర్ సర్కిల్‌లో మండలంలోని తెలుగు తమ్ముళ్లు ఉదయం 10 గంటలకు పెద్ద ఎత్తున పాల్గొని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని భారీ కేక్ కట్ చేసి అనంతరం విచ్చేసిన ప్రజలకు భోజనాలు పంచి పెట్టినారు. సిబిఎన్ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబి రాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసి అభిమానులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున రక్తదానం చేసినారు. ఈ సందర్భంగా వీకోటకు ఆనుకొని ఉన్నటువంటి పత్రాపల్లి చెరువు నుండి వీకోట మీదుగా కీలపల్లి చెరువు లోని కి అనుసంధానంగా ఉన్నటువంటి సప్లై ఛానల్‌ను పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి చొరవతో ముఖ్యమంత్రి సిబిఎన్ ఆశీస్సులతో, సిమెంట్ కాంక్రీట్ తో నిర్మితమవుతున్నటువంటి పనులను కూటమే ప్రభుత్వ నాయకులు సందర్శించి పనిలో నాణ్యత గురించి పరిశీలించి, గుత్తేదారుతో మాట్లాడుతూ.. పనులను నాణ్యతతో వేగవంతం చేయాలని సలహా ఇచ్చినారు. కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ డైరెక్టర్ రంగనాథ్, మండల తెదేపా అధ్యక్షుడు రాంబాబు, నాగరాజు, సుబ్బన్న, గజేంద్ర ధీరజ్,శబరిష్ , సోమశేఖర్,తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు

## దీర్ఘాయుష్షు కోరుతూ సూళ్లూరుపేటలో ఘనంగా ప్రత్యేకపూజలు



**సూళ్లూరుపేట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**
రాష్ట్ర ప్రజల శ్రేయస్సు,సమగ్ర అభివృద్ధి కోసం నారా చంద్రబాబు నాయుడు-76వ పుట్టిన రోజు సందర్భంగా సూళ్లూరుపేటలోని శ్రీ చెంగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ, నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న దూరదృష్టి కలిగిన నాయకుడు అని కొనియాడారు. ఆయన పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు-సాగిందని, భవిష్యత్తులో కూడా ప్రజల ఆశలను నెరవేర్చేలా సేవలు-కొనసాగించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ శ్రేయస్సు చేకూరాలని, చంద్రబాబు నాయుడికి ఆయురారోగ్యాలు కలగాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. పూజా కార్యక్రమంలో ప్రత్యేక హోమాలు, అర్చనల్ను నిర్వహించి రాష్ట్రంలో శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి కొనసాగాలని కోరుకున్నారు. ఈ వేడుకలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం నిండా భక్తి వాతావరణం నెలకొంది. కార్యక్రమం అనంతరం భక్తులకు-ప్రసాదాన్ని పంపిణీ చేశారు. పాల్గొన్న నాయకులు చంద్రబాబు నాయుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు మరింత శక్తి, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

## అభయ శంకరునికి అభిషేకం చేసిన ఆకుతోట రమేష్

**సూళ్లూరుపేట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఏప్రిల్ 20వ తేదీ సోమవారం ఉదయం సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న అభయ శంకరుని ఆలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని, ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ, రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలించాలని అభయ శంకరునికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ పురోహితులచే చంద్రబాబు నాయుడు నామధేయంపై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం చంద్రబాబు 76వ జన్మదిన వేడుకలు

## పలమనేరు పార్టీకార్యాలయంలో కేక్ కటింగ్ చేసిన ఎమ్మెల్యే అమర్

## వాడవాడలా సేవా కార్యక్రమాలు చేపట్టిన తెలుగు తమ్ముళ్లు

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**
రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడి 76వ జన్మదిన వేడుకలు సోమవారం పలమనేరులో ఘనంగా జరిగాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా అహర్నిశలు కష్టపడుతూ నిరంతరం ప్రజా సేవకై పరితపించే చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో రాణించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరుకున్నారు. పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని ప్రతిభ కనపరిచిన రాధా బంగ్లా చెందిన సురేష్‌ను అభినందించి ప్రశంసా పత్రాన్ని ఎమ్మెల్యే అందించారు. అదేవిధంగా పట్టణంలోని బస్టాండు ప్రాంగణంలో అన్న క్యాంటీన్ వద్ద తెలుగు



తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. కేక్ కటింగ్ తో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి చంద్రబాబు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాలలో నాయకులు ఆర్ బీసీ



కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడు, బ్రహ్మయ్య, నాగరాజు, ఖాజా, చాంద్ భాషా, బిఆర్సీ కుమార్, మదన్, శ్రీధర్, నదీం, పర్వీన్, ప్రమీలమ్మ లతో పాటు మండ ల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, గిరి తదితరులున్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసం బాబు నిండు నూరేళ్లు జీవించాలి

### మాజీ ఎమ్మెల్యే ఎస్.సి.వి నాయుడు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**
శ్రీకాళహస్తిలో మాజీ శాసనసభ్యులు ఎస్.సి.వి నాయుడు స్వగృహంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి మాజీ శాసనసభ్యులు ఎస్.సి.వి నాయుడు సారథ్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి జన్మదిన కేకును ఎస్.సి.వి నాయుడు కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, టిడిపి జిందాబాద్, మంత్రి నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్.సి.వి నాయుడు మాట్లాడుతూ ప్రపంచంలోనే విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఏపీని అక్షర క్రమంలోనే కాకుండా అభివృద్ధి పదంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతర శ్రామికుడిగా చేస్తున్న కృషి ఎనలేనిదని రాష్ట్ర అభ్యున్నతికి, సమాజంలో పేదరికం నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలు చంద్రబాబు దార్శినీకత ను చాటుతున్నాయి అన్నారు. అలాంటి మహా నాయకుడు రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం నూరు నిండేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులతో పాటు జీసస్, అల్లా సకల దేవతల దీవెనలు లభించాలని ఎస్.సి.వి నాయుడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుప్పంలో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 20:**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా కుప్పం పట్టణంలో సోమవారం విభిన్న కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ రాములవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్థానిక అన్న క్యాంటీన్‌లో ఉచిత అన్నదాన కార్యక్రమం చేపట్టారు. హంద్రీనీవా ద్వారా కుప్పం చెరువుకు చేరుకున్న కృష్ణా జలాలను స్థానిక మహిళలు బిందెలతో సేకరించి ర్యాలీగా తీసుకెళ్లి, 50 అడుగుల చంద్రబాబు నాయుడు కటౌట్‌కు అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తదుపరి కుప్పం పట్టణ చెరువు నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ స్థానిక బస్టాండ్ వరకు చేరుకున్నారు. అక్కడి నుంచి పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగించి బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 76 కిలోల భారీ కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జనసేన నాయకుడు ఆకులు గజేంద్రప్రసాద్

## పెద్దపంజాణిలో ఆత్మీయ పలకరింపు

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**




పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలం కత్తర్లపల్లిలో కార్యక్రమంలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీ అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిగత స్వభావం తన స్వభావం ఒకేలాగే ఉండడంవల్ల జనసేన పార్టీలోకి రావడం జరిగిందని తెలిపారు పలమనేరు నియోజకవర్గం మొత్తం జనసేన పార్టీ ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు . కార్యక్రమానికి చిత్తూరు జిల్లా జనసేన నాయకులు పూల చైతన్య , ఏఎంసీ మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ దిలీప్ , గంగవరం మండల ప్రెసిడెంట్ చంద్ర, పలమనేరు మండలం రూరల్ నాయకుడు నాగరాజు, పెద్దపంజాణి మండలం ప్రెసిడెంట్ శివ, బైరెడ్డిపల్లి మండల అధ్యక్షులు చైతన్య కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**
గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ రోడ్లో ఎస్ఆర్ పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు పుల్లూరు క్రాస్ రోడ్‌లో భారీ కేక్ కట్ చేసి పేల్చి సంబరాలు నిర్వహించారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధిపై ప్రజలకు తెలియజేశారు పుల్లూరు క్రాస్ రోడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సహకార సంఘ చైర్మన్ నిరంజన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తరుగు పూర్ణిమ బాబు, సహకార సంఘ డైరెక్టర్ నాగరాజు జలంధర్ నాయుడు మాజీ సర్పంచ్ కుప్పయ్య, సిద్దయ్య శెట్టి, మనీ సూరి రెడ్డి రామిరెడ్డి శ్రీహరి రెడ్డి జీవన్ గల్లా రాజ్ కుమార్ సురేష్, ఉదయ్ లోకేష్ బాబు గజేంద్ర నాగరాజు, మబూ బాషా నోమేష్ రెడ్డి ఉమాపతి రెడ్డి లోకయ్య ఢిల్లీ వంశీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన బొజ్జల బృందమ్మ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**
శ్రీకాళహస్తి వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, పట్టణ ప్రజలు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన త్రాగునీటి చలివేంద్రాన్ని స్వర్గీయ మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ ప్రారంభించారు. ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ఈ వాటర్ క్యాంపులను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం మరిన్ని చోట్ల ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించేలా అధికారులకు సూచనలు జారీ చేశాను. ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించు కోవాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పలక సంఘం కమిషనర్ భవాని ప్రసాద్ , ధర్మకర్తల మండలి సభ్యుడు గాదేపాకుల గోపి,శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు,షాకిర్ అలీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలకు ఒత్తిడి లేని విద్యనందించాలి

### ప్రైవేట్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సతీమణి రేణుకా రెడ్డి

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 20:**



ప్రస్తుత విద్యా విధానంలో పిల్లలపై తీవ్రమైన ఒత్తిడి, ఉందని, దీనివల్ల పిల్లలు డిప్రెషన్‌కు లోనవుతున్నారని పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి సతీమణి రేణుకారెడ్డి పేర్కొన్నారు. గంగవరం మండలంలో ప్రీ ఆన్ ఫ్యూచర్ ప్రైవేట్ పాఠశాల ప్రారంభోత్సవానికి సోమవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆమె పూజలు నిర్వహించిన అనంతరం పాఠశాలను ప్రారంభిం చారు. వినూత్నమైన ప్లే-బేస్డ్ ఎర్లీ ఎడ్యుకేషన్ స్కూల్‌ను ప్రారంభించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఆటల ద్వారా సాగే ఈ విద్యా విధానం పిల్లల్లో కమ్యూని కేషన్ స్కిల్స్, శారీరక, మానసిక ఎదుగుదల, సోషల్ స్కిల్స్,సృజనాత్మకతను పెంపొందించడా నికి సహాయపడుతుందని ఆమె వివరించారు. ఈ విధానం వల్ల పిల్లలు ఆత్మవిశ్వాసంతో పెరు గుతారని, భవిష్యత్తులో వారికి ఎటువంటి అలవాట్లు (ఛుఎఎఆషిఅశీఅం) లేకుండా మంచి పౌరు లుగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నూతన విద్యా విధానాన్ని అర్థం చేసు కుని, తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆమె కోరారు. అనంతరం పాఠశాల నిర్వాహ కురాలు మౌనికకు, ఆమె బృందానికి అభినందనలు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలమనే రు, గంగవరం, బైరెడ్డి పల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143